# విజయం
అక్షర సమరానికి నాంది..

https://vijayamdaily.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం





పేజీలు : 12 శనివారం అక్టోబర్ 07-2023 https://vijayamdaily.com


# కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యం: నామ

- కార్యకర్తలు సమరోత్సాహంతో పని చేయాలి
- సమైక్యంగా సమన్వయంతో ముందుకు సాగాలి
- వైరాలో బీఆర్ఎస్ బోణీ ఖాయం : వైరా ఎన్నికల పరిశీలకులు నల్లమల
- ప్రజా క్షేత్రంలో సైనికుల్లా పని చేయాలి : మదన్ లాల్
- ఆశీర్వదించండి!..అండగా ఉంటా.. : మదన్ లాల్
- ఏన్కూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైరా ఎన్నికల పరిశీలకులు నల్లమల, అభ్యర్థి మదన్ లాల్ స్పష్టీకరణ





వైరా, అక్టోబర్ 6 (విజయం న్యూస్):

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గెలుపునకు పార్టీ కార్యకర్తలు సమరోత్సాహంతో సమిష్టిగా పని చేయాలని రైతు బంధు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు, వైరా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నల్లమల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం కవిరాజ్ నగర్ లోని మదన్ లాల్ స్వగృహంలో జరిగిన పార్టీ ఏన్కూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నల్లమల మాట్లాడారు. మదన్ లాల్ గెలుపును కాంక్షిస్తూ ఇప్పటి వరకు వైరా, సింగరేణి, ఏన్కూరు మండలాలకు సంబంధించి బూత్ లెవల్ కమిటీల ఏర్పాటు ప్రక్రియ పూర్తి అయిందని, మిగతా మండలాల బూత్ లెవల్ కమిటీలను ఒకటి రెండు రోజుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. బూత్ లెవల్ కమిటీకి సంబంధించి ప్రతి వంద మందికి ఒకరు చొప్పున ఆరుగురికి తగ్గకుండా కమిటీ వేయడం జరిగిందన్నారు. వీరంతా సమైఖ్యంగా సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణలో ముందుకు సాగి మదన్ లాల్ విజయానికి శ్రమించాలని పేర్కొన్నారు. 2లో..

# సహాయం చేస్తే భిక్షం అంటారా..?

- సంపాధించుకున్న డబ్బులు ఎవరైనా ఇస్తారా..?
- పేదల కోసం ఏదైనా చేస్తా
- మాట తప్పను మడమ్మ తిప్పను
- స్పష్టం చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
- కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కందాళ
- పార్టీలోకి భారీగా చేరికలు




(కూసుమంచి-విజయం న్యూస్)

పేదలకు సహాయం చేస్తే కొందరు నాయకులు పేదలు బిక్షగాళ్లు అంటూ సంబోదిస్తున్నారని, సంపాధించుకున్న డబ్బును సహాయంచేస్తుంటే పిల్లికి కూడా బిచ్చమెట్టని నాయకులు పేదలకు సహాయం చేసేదాన్ని తప్పుపడుతున్నారని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా నేలపట్ల గ్రామంలో పర్యటించిన ఆయన పలువురు చేరికలు ఉండటంతో పార్టీలోకి కొత్తగా వచ్చిన కార్యకర్తలందరికి కండువలు కప్పి స్వాగతం పలికారు. సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కందాళ కి ఘన స్వాగతం పలికిన నేలపట్ల గ్రామస్థులు, ఆయనకు పూల వర్షం కురిపించారు. అనంతరం నర్సింహులగూడెంలో పర్యటించిన కందాళ ఉపేందర్ రెడ్డి 20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన 22 కుటుంబాల కార్యకర్తలు పలువురు పార్టీలో చేరగా, వారికి కండువలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం కూసుమంచి మండలం కొత్తూరు గ్రామంలో రూ. 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం షాలీమ్ ప్రేయర్ చర్చ్ సందర్శించి,విరాళాలు అందించారు. అక్కడ నుంచి ఎర్రగడ్డ గ్రామ పంచాయతీకి చేరిన ఆయన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలో రూ.20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను సంపాదించుకున్న డబ్బులను పేదలకు సహాయం చేస్తే భిక్షం అంటున్నారు. అందరికీ డబ్బులు ఉంటాయి కానీ సాయం చేసే గుణం కొందరికే ఉంటుందా..?

2లో..



## రూ.4.69కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన

### మరింత అభివృద్ధి చేయడమే నా లక్ష్యమన్న మంత్రి

ఖమ్మం అక్టోబర్ 6(విజయంన్యూస్):

ఖమ్మం నగరంలోని 2, 3, 36, 41వ డివిజన్‌లో రూ.4.69కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. శుక్రవారం ఖమ్మం నగరం లోని 41వ డివిజన్ సీక్వెల్ రోడ్ నందు సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. ఎస్డీఎఫ్ రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఎల్ఆర్ఎస్ రూ.20 లక్షలుతో నిర్మించిన సీసీ రోడ్స్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. 2వ డివిజన్ ఎల్ఆర్ఎస్, ఎస్డీఎఫ్ నిధులు రూ.1.10 కోట్లతో సీసీ రోడ్స్ మరియు సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 2లో..

# సహాయం చేస్తే భిక్షం అంటారా..?

(మొదటిపేజీ తరువాయి..)

కానీ నాకు ప్రజలు ముఖ్యం. సంపాధన కాదు.. ప్రజల కోసం ఏదైనా చేస్తానని కందాళ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. విమ్మర్శలు చేసే నేతలకు ఒక్కటే చెబుతున్నా.. చేతనైతే సాయం చేయండి, చేసేవారిని విమ్మర్శిస్తే సహించేది లేదని, ప్రజలే బుద్ది చెబుతారని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచించారు.



### నేలకొండపల్లి మండలంలో

నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో రూ.4 కోట్లతో నూతనంగా నిర్మించే శంకరగిరి తండా నుండి అరెగూడెం వయా అమ్మగూడెం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ ముఠాపురం కార్యాలయం, గోదామును డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు

### ఖమ్మం రూరల్ మండలంలో

ఖమ్మం రూరల్ మండలంలోని రూ.55 కోట్లతో పల్లేగూడెం-మంగళగూడెం, తీర్థాల వద్ద ఆకేరు వాగు పై హైలెవల్ వంతెన,చెక్ డ్యాం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ తాత మధు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. గుదూరుపాడు గ్రామానికి చెందిన 22 కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యం: నామ



(మొదటిపేజీ తరువాయి..)

ఈసారి తప్పనిసరిగా వైరాలో బీఆర్ఎస్ బోణీ చేసి, తీరుతుందని అన్నారు. ఎన్నికైన బూత్ లెవల్ కమిటీలు గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. వందేళ్లలో సాధించలేని అద్భుత ప్రగతిని కేసీఆర్ కేవలం 9 ఏళ్లలోనే సాధించి, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేశారని, మళ్లీ మూడోసారి కేసీఆర్ సీఎం కావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రజల్లోకి దూసుకుపోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రజా క్షేత్రంలో సైనికుల్లా పని చేయాలన్నారు.వైరా అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ బూత్ లెవల్ కమిటీ సభ్యులంతా నిత్యం ప్రజల మద్యే ప్రజలతోనే ఉంటూ పార్టీ గెలుపునకు శ్రమించాలన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును పునః పరిశీలించుకుంటూ ఎన్నికల క్షేత్రంలో ముందుకు పోవాలన్నారు. త్వరలో సీఎం కేసీఆర్ ప్రకటించనున్న పార్టీ మేనిఫెస్టో అద్భుతరీతిలో ఉండబోతుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మేనిఫెస్టో రూపకల్పన జరుగు తుందన్నారు. చేసుకున్న అభివృద్ధి కొనసాగాలన్నా, మరింత సంక్షేమం కావాలన్నా మళ్లీ మూడోసారి కేసీఆర్ సీఎం కావాల్సిందేనని అన్నారు.వైరా నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనను ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ప్రజలు దీవిస్తే నియోజక వర్గానికి వన్నె తెచ్చే విదంగా మరింతగా పని చేస్తానని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి శక్తియుక్తులను కూడగట్టుకొని అహర్నిశలు పని చేస్తానని, ఆశీర్వదించాలని మదన్ లాల్ కోరారు. ఎవరెన్ని మాట్లాడినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం అయ్యేది కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తనని భారీ మెజారిటీతో ఆదరించాలని మదన్ లాల్ ప్రజల్ని కోరారు. నాయకులు, కార్యకర్తలు,బూత్ కమిటీలు పట్టుదలతో తన గెలుపునకు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా , సింగరేణి,ఏన్కూరు మండలాల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, బాణోత్ సురేష్ , వైరా, ఏన్కూరు సింగరేణి జెడ్పీటీసీలు కనకదుర్గ, జగన్,బుజ్జీ, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, మాజీ జెడ్పీటీసీ వీరేందర్, రావూరి శ్రీనివాసరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, మోరంపూడి ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు,మండల , గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నేటి నుంచి ఎంపీ నామ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన

బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనడంతో పాటు కొత్తగూడెం, పాల్వంచ, ఖమ్మంలో పర్యటిస్తారు. ఆదివారం ఖమ్మం, కొణిజర్ల, మధిర, చింతకాని మండలాల్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ ఆఫీస్ పేర్కొంది. ఈ సందర్భంగా పలు కుటుంబాలను కూడా నామ పరామర్శిస్తారని తెలిపింది. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.



# రైతులను విస్మరించిన బిఆర్ఎస్ పార్టీని గద్దెదించాలి

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్

(ముదిగొండ-విజయం న్యూస్)

రైతుల పేరు మీద ఉన్న రుణాల మొత్తాన్ని ఒకేసారి రద్దు చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో జరిగిన మండల కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల పరిస్థితులు చాలా దుర్భరంగా మారాయని ఎన్నికల మేనిఫెస్టోలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి చాలా ఆలస్యంగా చేయడం వల్ల వడ్డీ కూడా అసలు అంత స్థాయికి చేరిందని ఇప్పుడు అసలు రద్దుచేసి వడ్డీ ముక్కు పిండి వసూలు చేస్తున్నారని దీని వల్ల రైతులకు ఎలాంటి లాభం లేదని కాబట్టి వచ్చేసరికి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తారని కాబట్టి కాంగ్రెస్ పార్టీని అధికారం తేవడానికి కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులలా పనిచేయాలని తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ ఆని ఆమె రుణం తీర్చుకోవాలని వచ్చేసారి జరిగే ఎన్నికల్లో ఖమ్మం నుంచి పది స్థానాలు గెలుస్తామని రైతులకు కొత్తగా రుణాలు పెంచాలని ఎరువులు విత్తనాలు సబ్సిడీ మీద ఇవ్వాలని రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు కిసాన్ కాంగ్రెస్ ను గ్రామీణ ప్రాంత నుండి బలోపేతం చేయాలని రైతు సమస్యలపై నిరంతరం పోరాడాలని కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ స్కీములను రైతులకు వివరించాలని పిలుపునిచ్చారు. యూరియాని రైతులకు అందుబాటులో ఉంచాలని సొసైటీల ద్వారా రైతుల సరిపడా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి, ఎంపీటీసీ దేవరపల్లి ఆదినారాయణ రెడ్డి, మండేపూడి ఆనందరావు, పందిరి అంజయ్య, భాస్కర్, .రాఘవరెడ్డి, మల్లెల రామారావు, ముత్తినేని సత్యనారాయణ, వడ్డే మాధవరావు, వడ్డెల్లి వీరరాఘవులు, తాటికొండ రమేష్, వెంగళరావు, బాబురావు రెడ్డి, యిలువల పుల్లారెడ్డి , మండల కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.4.69కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి..)



3వ డివిజన్ బల్లేపల్లి నందు ఎల్ఆర్ఎస్ అండ్ ఎస్డీఎఫ్ నిధులు రూ.1.15కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్స్ మరియు సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 36వ డివిజన్ ట్రంక్ రోడ్ నందు ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ మరియు కవర్ స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గాంధి చౌక్, గోల్డ్ కాంప్లెక్స్ వద్ద ఎల్ఆర్ఎస్ నిధులు రూ.24 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, పసుమర్తి రాంమోహన్, దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు, వేములపల్లి వెంకటేశ్వరరావు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణా రావు, కొత్త వేంకటేశ్వర రావు, నున్నా మాధవరావు, కోనకంచి ప్రసాద్, నగేష్, నర్రా యల్లయ్య, కుర్రా మాధవ రావు, తోట వీరభద్రం, దొన్వాన్ రవి, కోటి, సుబ్బారావు, సద్దాం స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# సమస్యలు పరిష్కరించరట.. సమ్మెలు వద్దట..!!

- కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ, కేసీఆర్
- ఎన్నికలలో కార్మికవర్గ సత్తా చూపాలి..
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాల్సిందే..!
- కార్మిక మహాసభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు
- ఖమ్మం నగర వీధుల్లో స్కీమ్ వర్కర్ల మహా ప్రదర్శన




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కార్మికుల కష్టంతో నడుస్తున్న ప్రభుత్వాలు వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని, కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. సమస్యలు పరిష్కరించం... సమ్మెలు చేయెుద్దని ప్రభుత్వాలు హుకుం జారీ చేస్తున్నాయన్నారు. కార్మికుల రెక్కల కష్టంతో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, అదే వర్కర్లకు కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని అన్నారు. కనీస వేతనం రూ.,26వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్ల సమస్యలపై ఖమ్మం సుందరయ్య భవనం ఎదుట ఎస్ఎస్పీ గ్రౌండ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్మిక మహాసభను ఉద్దేశించి పాలడుగు భాస్కర్ మాట్లాడారు. ఒక డిమాండ్ పరిష్కారం కోసం నాలుగు సమ్మెలు చేయాల్సి వస్తుందని అన్నారు. చర్చలతో పరిష్కరిస్తాం, సమ్మెలు చేయెుద్దంటున్న ప్రభుత్వం.. పోరాటాలు చేస్తే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. కార్మికుల రెక్కల కష్టం పై ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయన్నారు. కార్మిక హక్కుల పై మోడీ, కేసీఆర్ దాడులు చేస్తున్నారని తెలిపారు. కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో సత్తా చూపాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపల్ కార్మికులకు నెలకు రూ. 21 వేల వేతనం ఇస్తున్నారని, తెలంగాణలో మాత్రం



రూ. 15000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఒకే పనికి రెండు రాష్ట్రాల్లో వేర్వేరు వేతనాలు ఏంటని ప్రశ్నించారు. పాఠశాలల్లో శుక్రవారం నుంచి అల్పాహారం ఏర్పాటు చేసిన ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం కార్మికులపై అదనపు భారం మోపింది తప్ప ఆ మేరకు వేతనం పెంచడం లేదని అన్నారు. పోరాటంతోనే ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం అని అనుభవపూర్వకంగా తెలిసిందన్నారు.

### మొండిగా తెలంగాణ ప్రభుత్వం: నున్నా నాగేశ్వరరావు

కార్మిక సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబానికి పదవులు వచ్చాయి కానీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. సిఐటియు పోరాటాలకు సిపిఐ (ఎం) అండగా ఉంటుందని తెలిపారు. పోరాటాలు చేస్తే తప్ప ఏ సమస్యకూ పరిష్కారం లభించలేదని, ఏ ప్రభుత్వం కూడా దయతో సమస్యలు పరిష్కరించలేదని తెలిపారు. డిమాండ్లు నెరవేర్చుకునేందుకు సీఐటీయూ సమ్మె చేస్తే అవి నెరవేరడంతోనే కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి బీఆర్ఎస్ అనుకూల కార్మిక సంఘాల నేతలు పదవులు పొందుతున్నారని విమర్శించారు. అంతకుముందు పెవిలియన్ గ్రౌండ్ నుంచి మహాప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు యర్ర శ్రీకాంత్, వై. విక్రమ్, రమ్య, నాయకులు నరసింహారావు, మంగమ్మ, జల్లా ఉపేందర్, బండారు యాకయ్య, బాణోత్ కమల, భూక్యా శ్రీను, పద్మా, దుగ్గి కృష్ణ, ప్రసాద్, గోపాల్, వేణు, ఏడుకొండలు, రాంబాబు, వెంకయ్య, నరేందర్, రాములు, కళ్యాణి, మురళి, యర్ర మల్లికార్జున్, పాపారాణి తదితరులు పాల్గొన్నారు.



## ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నేత ఊకంటి గోపాల్ రావు**

**మూలుగూడెం గ్రామంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాల ప్రచారం**

(కొత్తగూడెం-విజయం న్యూస్)

ఎవరెన్ని కుట్రలు చేసినా రాజకీయ జిమ్మిక్కులు చేసినా ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ పతనం మొదలైందని దీనిని ఎవరు ఆపలేరని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్ అన్నారు. శుక్రవారం చుంచుపల్లి మండలం పెనగడప, మూలుగుడెం గ్రామాల్లో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తెచ్చిన 6 గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వారు మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని అనేక సంస్థలు సర్వేలు చేసి ఇదే విషయాన్ని ఖరారు చేసాయన్నారు. దాదాపు ఇప్పటికే మెజార్టీ శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోబోతుందని అన్నారు. తెలంగాణలో ఇప్పటికే 67 సీట్లలో గెలుపు ఖాయమని సర్వేలు తేల్చాయని, కొత్తగూడెం నియోజకవర్గంలోను హస్తం హవ కొనసాగడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ళ మురళి, కనకరాజు, పూనెం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, సత్యనారాయణ రెడ్డి, సుప్రియ ఆకులూరి, దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, మహేష్, అడప నవీన్, నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, శ్యామ్, నరేష్, పండు, ప్రవీణ్, స్థానికులు గోరె బాబు,మన్నె.శ్రీను,కోరేం కృష్ణ, కొండలు,గురుమూర్తి, శ్రీను, వెంకన్న, నాగరాజు, భద్రమ్మ కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జనసేన పార్టీ పోటీ చేస్తుంది

## ఖమ్మం జిల్లాలో సైతం జనసేన పోటీకి సిద్ధం

(ఖమ్మంనగరం-విజయంన్యూస్)

ఖమ్మం నగరంలో ప్రెస్ క్లబ్ నందు జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గం తరుపున నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ రామకృష్ణ మిర్యాల మాట్లాడుతూ.... అన్ని రంగాల ప్రజలు జనసేనకు మద్దతు ఇచ్చి ఖమ్మం నియోజకవర్గం లో జనసేన పార్టీని గెలిపించాలి. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ప్రజల పక్షాన నిలబడి పోరాడతాం గతములో రైతుల రుణమాఫీ కోసం పాదయాత్ర చేయడం జరిగింది . ప్రవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఇంకా ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగింది. ప్రతి సమస్యను మా నాయకుడు పవన్ కళ్యాణ్ దగ్గరకు తీసుకుని వెళ్ళి పరిష్కరిస్తాం. మీ భవిష్యత్తు, మీ బిడ్డల భవిష్యత్తు కోసం మమ్మల్ని మీ బిడ్డగా ఆదరించి జనసేన పార్టీకీ ఖమ్మం నియోజకవర్గంలో మద్దతిచ్చి గెలిపించుకోవాలి అని కోరుకుంటున్నా . అదే విధంగా జగన్మోహన్ మిరియాల మాట్లాడుతూ గతంలో కార్పొరేషణ్ ఎలక్షన్లో ఖమ్మం నగరంలో ఐదు స్థానాలు పోటీ చేయడం జరిగింది ఆ ఐదు స్థానంలో జనసేన పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా ఓటర్లు ప్రభావితం చేయడం జరిగింది మరోసారి జనసేన పార్టీకీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించాలని ఖమ్మం నియోజకవర్గం యువతరం ప్రజలను కోరడం జరిగింది. నగర అధ్యక్షులు మేడబోయిన కార్తీక్ మాట్లాడుతూ గతంలో కార్పొరేషన్ లో పోటీ చేసిన స్థానాల్లో ప్రజలు మా మీద పెట్టుకుని నమ్మకాన్ని గుర్తు చేసుకుని ఈసారి సా ర్వత్రిక ఎన్నికల ఖమ్మం ఖమ్మం నియోజకవర్గం



లో జనసేన పార్టీ పోటీ చేయడానికి పలైన కారణమని తెలియజేశారు. నగర ప్రధాన కార్యదర్శి యాసంనేని అజయ్ కృష్ణ మాట్లాడుతూ యువతకి ఉద్యోగ ఉపాధి కావాలంటే ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా ఈ యువత తరఫున జనసేన పార్టీ ప్రభుత్వ పాలకులను ప్రశ్నిస్తుంది, ఒక్కసారి ఈ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీకీ అండగా నిలబడాలని ఖమ్మం నియోజకవర్గం ప్రజలను, యువతను ఈ మీడియా సమావేశంలో కోరడం జరిగింది. జనసేన నాయకులు బండారి రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీకీ బలం యువత ఈ సారి ఎలక్షన్ లో యువత జనసేన పార్టీకి అండగా నిలబడి గెలుపు దిశగా ముందుంటుందని తెలియజేశారు. మహిళా నాయకురాలు విజయ మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి మహిళలు సైతం నేటి రాజకీయ వ్యవస్థలో పోరాడుతున్నది అంటే అది కేవలం జనసేన పార్టీలోనే సాధ్యం కావున ఖమ్మం నియోజకవర్గంలో ఉన్న మహిళలు ఈసారి ఎలక్షన్లో ఒక అన్నగా ఒక తమ్ముడుగా భావించి జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ , ఖమ్మం రాష్ట్ర నాయకులు జగన్ మోహన్, ఖమ్మం జిల్లా నాయకులు బండారు రామకృష్ణ , ఖమ్మం నగర అధ్యక్షులు మెడబోయిన కార్తీక్, ప్రధాన కార్యదర్శి యాసంనేని అజయ్, కృష్ణ, నగర మహిళ అధ్యక్షురాలు జెట్టి విజయ కుమారి, ఉపాధ్యక్షులు తుడుం ఉత్తమ్ రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణాల శ్రీకాంత్, గుండ్ల పవన్ కళ్యాణ్, లింగాల పుల్లారావు, సెక్రెటరీ కడియాల నరసింహారావు, వల్లం కొండ ఉపేందర్, ఫయాజ్ విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు గంజి ఉదయ్, విజయ్, రఘునాథపాలెం అధ్యక్షుడు సచ్చు స్రవంత్ కన్న, 43 డివిజన్ అధ్యక్షులు బాసిపొంగు సతీశ్, కార్యకర్తలు కొండేరు నగేష్, మద్దెల వంశీ, మాచర్ల నాగరాజు పాల్గొన్నారు.

04 ఖమ్మం శనివారం అక్టోబర్ |07 |2023
Visit on web site : www. vijayamdaily.com
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
vijayam_daily vijayam_telugu vijayam_news
విజయం

# సైబర్ మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి

**సైబర్ జాగృతి కార్యక్రమంలో ఏసీపీ. శంకర్**

**(ఖమ్మం క్రైమ్-విజయం న్యూస్)**



సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ కె.శంకర్ అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల అవగాహన కోసం నిర్వహిస్తున్న సైబర్ జాగృతి కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం నగరంలోని మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో సైబర్ జాగృతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీపీఎస్ ఏసీపీ మాట్లాడుతూ..పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే సైబర్ నేరాలు విజృంభిస్తున్నాయని, ఈ తరహా నేరాల్లో మనుషులు కనిపించరని, వారి గొంతూ వినిపించదని, కానీ మోసాలు జరిగిపోతుంటాయని అన్నారు. ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమే కాకుండా... ఫోన్లలోని రహస్య సమాచారాన్ని సైతం తస్కరిస్తారని అన్నారు. కేవలం అవగాహనలేమి కారణంగా వ్యక్తిగత గోప్యత, భద్రత కోల్పోతున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఏదో ఆశ చూపి వల వేస్తుంటారని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్‌నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలను అడ్డుకోవడంలో భాగంగా కేంద్రం 1930 టోల్ ఫ్రీ నంబర్‌తో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని. తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆధ్వర్యంలో 24/7 ఈ కాల్‌సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సెంటర్‌కు వచ్చే కాల్స్‌ను మేనేజ్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే కాల్స్ నేరుగా అక్కడ పనిచేసే సిబ్బందికి వెళ్తుంటాయని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌కు ఆయా బ్యాంకుల రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్‌లు అనుసంధానమై ఉంటాయని. సైబర్‌నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, తమ వైపు నుంచి తక్షణ చర్యలు తీసుకునేందుకు రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్స్‌ను అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీంతో కాల్‌సెంటర్ నుంచి సమాచారం వెళ్లగానే.. ఆయా బ్యాంక్ రిస్క్ మేనేజ్‌మెంట్ టీమ్స్ అప్రమత్తమై బ్యాంకు ఖాతాల ఆధారంగా డబ్బు ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని గుర్తించి, ఆ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారని తెలిపారు. నేరగాళ్లు ఆ ఖాతాల్లో నుంచి డబ్బు డ్రా చేయకుండా ఉంటే.. అందులో ఉండే నగదు కూడా ఫ్రీజ్ అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అప్లికేషన్స్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, క్రెడిట్ డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ప్రామాణీకరణ మోసాలు మరియు ఒలెక్స్ మోసాలు మరియు డయల్ 1930, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ గురించి 24 గంటల్లో ఫిర్యాదు చేయడం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, ఎస్‌ఐ రంజిత్ కుమార్, డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మావతి పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## గడప గడపకూ పొంగులేటి ప్రసాద్ రెడ్డి ...!

## కూసుమంచి మండలం గట్టుసింగారంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**(కూసుమంచి-విజయం న్యూస్)**



రాబోయే ఎన్నికల్లో 78స్థానాలను గెలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కూసుమంచి మండలంలోని గట్టుసింగారం, జుజ్జులరావుపేటలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు రెండు నెలల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టె గురవయ్య, సర్పంచ్ ఖాదర్ బాబు, వైస్ సర్పంచ్ సింహాద్రి, నాయకులు హఫీజ్ ఉద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బారి వీరభద్రం, కొండా మహిపాల్, ఆలేటి రాము, సుధాకర్ రెడ్డి, సారబుడ్ల శ్రీనివాస రెడ్డి, దేవరపల్లి నాగిరెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, శేశిరెడ్డి, పాపారావు, సుధాకర్, సత్యనారాయణ, వీరారెడ్డి, రమణ, ఇబ్రహీం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం రూరల్ లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం రూరల్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పెద్దతండాలో మృతి చెందిన ఉర్సు శ్రీను మృతదేహాన్ని, నాయుడుపేట లో మృతి చెందిన పలసల నర్సమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర అశోక్ నాయక్, బానోత్ భాస్కర్, బానోత్ కిషోర్, బానోత్ హరి, ధరావత్ నారాయణ, యశోదమ్మ, మల్లయ్య, జగదీష్, సంగయ్య, నరేష్, బానోత్ దివ్య, బానోత్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.





# కుట్టు మిషన్‌లు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం -విజయం న్యూస్)**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




అన్నారు. ఖమ్మం నగరం పోలియో హెూం నందు శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్‌ఆర్‌ఐ వారి సహకారంతో సమకూర్చిన కుట్టు మిషన్ లను మంత్రి పువ్వాడ చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి శిక్షణ పత్రాలు, కుట్టు మిషన్‌లు అందజేయడం పట్ల మంత్రి పువ్వాడ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబ పోషణలో భాగంగా మహిళ తన కాళ్ళ మీద నిలబడే విధంగా ఈ స్వయం ఉపాధి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సదించేందుకు ముందు వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉందేందుకు టైలరింగ్ మంచి ఉపాధి అని అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్, కార్పొరేటర్ కమర్తపు మురళీ, పగడాల నాగరాజు, ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ప్రతినిధి బయ్యన బాబు, బండి నాగేశ్వర రావు, సాగర్, సీతారాం బాబు, చెరుకూరి యుగంధర్, అత్కురి రామారావు, పీవీ శ్రీనివాస్, చరుగుండ్ల రవి, నగేష్, శ్రీనివాస్, రెహమాన్, సురేష్ నాగరాజు, అనిల్, మనోహర్, సురేష్, నాగలక్ష్మి, కవిత, రాధమ్మ, అఫ్జల్ భీ తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపింది కేసీఆర్

**కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి ఆర్థికాభివృద్ధికి చేయూత**

**బీసీ బంధు చెక్కులను పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం, అక్టోబర్ 6(విజయంన్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శు






క్రవారం ఖమ్మం నగరం భక్త రామదాసు కళాక్షేత్రంలో బీసీ బంధు పథకం క్రింద రూ.3 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను 300 మంది లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతరించి పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయల సాయం అందిచెందుకు బీసీ బంధు పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వర్యులు నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నేడు అందిస్తున్నదని అన్నారు. కుల వృత్తులకు ప్రభుత్వం లక్ష రూపాయలు అందచేస్తుందిని, రుణం కాదని ఇది గ్రాంట్ అని మంత్రి వివరించారు. తిరిగి చెల్లించాల్సిన పని లేదని స్పష్టం చేశారు. తమ వ్యాపార పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తున్నదని దీన్ని సద్వినియోగించుకుని బిసిలు ఆర్థికంగా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. బిసి బందు పథకం ద్వారా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రతీ నెల కొనసాగే నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, నేడు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ గౌరవంగా జీవించాలనే ఉదేశ్యంతో కులవృత్తులను బలోపేతం చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ గారని పేర్కొన్నారు. అణగారిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆర్ గారేనని అన్నారు. మన కుటుంబాన్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి గారికి అండగా నిలవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతి, కార్పొరేటర్లు మక్బూల్, బుర్రి వెంకట్ కుమార్, గజ్జెల లక్ష్మీ, దోన్వాన్ సరస్వతి, ముక్కాల కమల, పసుమర్తి రాంమోహన్, పాకాలపాటి విజయ నిర్మల, రావూరి కరుణ, బుడిగం శ్రీనివాస్, దాదే అమృతమ్మ, చిరుమామిళ్ళ లక్ష్మీ, దండా జ్యోతి రెడ్డి, నిరీషా రెడ్డి, మందడపు లక్ష్మీ, దనాల రాధ, కురాకుల వలరాజ్, మోతారపు శ్రావణి, రఘునాధపాలెం మండల జెడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపిపి గుత్తా రవి, సర్పంచ్ లు మాదంశెట్టి హరి ప్రసాద్, మెంటెం రామారావు, ప్రదీప్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు పథకం సర్వే ప్రారంభం

**సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, అక్టోబర్ 6(విజయం న్యూస్):**

జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాల దళిత కుటుంబాలకు ప్రభుత్వం దళితబంధు మంజూరుచేస్తూ జీవో 16 ని సెప్టెంబర్ 30న విడుదల చేసిందని, ఇట్టి ఆదేశాల మేరకు శుక్రవారం నుండి సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాల్లో దళితబంధు సర్వే ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి, లబ్దిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 77455 మంది ఎస్సి జనాభా ఉండగా, 25143 కుటుంబాలు ఉన్నట్లు, బోనకల్ మండలంలో 14567 మంది ఎస్సి జనాభా ఉండగా 4922 ఎస్సి కుటుంబాలు ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మొత్తం 30065 ఎస్సి కుటుంబాలకు కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 3006.50 కోట్ల రూపాయలు అందనున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాలను 35 క్లస్టర్లుగా విభజించి, ఒక్కో క్లస్టర్ కి ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా, మండల స్థాయిలో పర్యవేక్షణకు ఒక్కో మండలానికి ఒక ఉన్నతాధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తిచేసి, ప్రతి దళిత కుటుంబానికి వారు కోరే యూనిట్ల గ్రౌండింగ్ కి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. లబ్ధిదారులు యూనిట్ల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబంలోని వారే యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహించుకొనేలా ఉండాలని ఆయన తెలిపారు. అనుభవం, నైపుణ్యం గల యూనిట్లను ఎంచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా చింతకాని మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, మండలంలోని 3642 దళిత కుటుంబాలకు, నియోజకవర్గానికి 100 కుటుంబాల చొప్పున 483 కుటుంబాలకు, మొత్తంగా 4125 కుటుంబాలకు కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 412.50 కోట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి దళితులు చేరుకోవాలని ఆయన అన్నారు. దళితులు సమాజంలో గౌరవంగా బతకాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి, అమలుచేస్తుందని అన్నారు. దళితులను ఆర్థిక, సామాజిక వివక్ష నుండి దూరంచేసి, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.



# లంబాడీల ఐక్య వేదిక జిల్లా ఇంచార్జిగా బాలు నాయక్...

**లైవ్ జిల్లా ఇన్చార్జిగా రెండోసారి నియమితులైన బాలునాయక్ కు పలువురు అభినందనలు...**



**కారేపల్లి, అక్టోబర్ 6(విజయంన్యూస్)**

నిరంతరం బంజారా గిరిజనుల మధ్య ఉంటూ వారికి ఎటువంటి సమస్యలు వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ జాతి ఐక్యతను వినలేని కృషి చేస్తున్న బంజారా ముద్దుబిడ్డ బాలునాయక్ కు లంబాడీల ఐక్య వేదిక “లైవ్” రెండవసారి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమించడం పట్ల పలువురు అభినందించారు. లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ జాదవ్ గుగులోత్ జాతి వేదికలో భాగంగా సింగరేణి మండలానికి చెందిన బానోత్ బాలు నాయక్ ను లంబాడీల ఐక్యవేదిక “లైవ్” ఖమ్మం జిల్లా ఇంచార్జిగా రెండోవసారి బాధ్యతలు ఇస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లంబాడిల ఐక్యవేదిక జిల్లా ఇన్చార్జి బానోత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో లైవ్ జిల్లా ఇన్చార్జిగా రెండోసారి నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ జాదవ్ గుగులోత్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గ్వార్ బొలి ని రాష్ట్ర భాషగా గుర్తించాలని, రాజ్యాంగం 9 వ షెడ్యూల్ లో చేర్చలని దాని కోసం ఇంకా ప్రభుత్వం ఎటువంటి తీర్మానం చేయలేదు అనా విషయాన్ని తెలియ చేసి జాతిని చైతన్యం చేస్తాను అని తెలిపారు. ముఖ్యంగా సేవాలాల్ మహరాజ్ జయంతి, శీత్లా పండుగ, తీజ్ లాంటి గోర్ ధర్మ పండగలను గుర్తించి వాటిని ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, లైవ్ చేస్తున్న కార్యక్రమాల గురించి తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి తండా పంచాయతీ కి రెవెన్యూ హెూదా కోసం పని ఎలా చేయాలో, అలాగే ప్రతి పంచాయతీ లో కమ్యూనిటీ భవన%శీ% లు ఏర్పాటును గుర్తించి వాటిని బంజారా భవన్ ల పేరుతో నిర్మించాలని కోరారు. దానికి తోడుగా గిరిజన యూనివర్శిటీ పై మరియు బయ్యారం ఉక్కు కర్మాగారం వలన కలిగే ప్రయోజన లపై వాటిని సాధించడంలో యువత విస్తృతముగా భాగస్వాములు అవ్వడం పై అవగాహన కలిగించి వారిని జాతి పునర్నిర్మాణంలో బాగాస్వాములను చేస్తామన్ని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, సమస్య పరిష్కారంమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. లంబాడి ఐక్యవేదిక “లైవ్” ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ కు సింగరేణి మండల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు..

# వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది సీఎం కేసీఆర్

### రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

### సీఎం బ్రేక్ పాస్ట్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 6(విజయం న్యూస్):**

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండి మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని, ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలువనుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న "ముఖ్యమంత్రి అల్పాహారం" పథకాన్ని మంత్రి స్థానిక రోటరీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి చిన్నారులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే ఉదయం వేళల్లో రాగిజావను అందిస్తుండగా, మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో పాటు అందిస్తున్నామన్నారు. ఈ రెండింటికి మధ్యలో ఇకపై అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందించాలని ముఖ్యమంత్రి కేసీఅర్ నిర్ణయించడం మంచి విషయం అన్నారు. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని అన్ని స్థాయిల విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని ఇక నుండి



ప్రతి రోజూ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు వెనుకాడే పరిస్థితుల నుండి నేడు ఎమ్మెల్యే, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి లు ఇతర ప్రజాప్రతినిధుల దగ్గరికి సిఫారసు కోసం వెళ్తున్నారని అంటే ప్రభుత్వ విద్య ఏ స్థాయికి చేరిందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు గాను బడ్జెట్ లో అధిక నిధులు విడుదల చేస్తూ విద్యా ప్రమాణాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిందన్నారు. ఒకప్పుడు పాఠశాలలో రేకుల షెడ్ ల కింద వంట, దొడ్డు బియ్యంతో భోజనం, సరైన వసతులు లేక, అరకొర నిధులు, నిర్వహణ లోపం ఇలా అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనలు చూశామని, కానీ నేడు ఆ పరిస్థితులను అధిగమించి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కిచెన్ గదులు, నిధులు, సన్న బియ్యం అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్య యొక్క అవశ్యకతను గుర్తించి, మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి పథకాన్ని రూపొందించి దశల వారీగా అన్ని ప్రభుత్వం పాఠశాలలో కార్పొరేట్ కు ధీటుగా అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున పైలట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభోత్సవం చేసుకున్నట్లు, దశరా సెలవుల తర్వాత జిల్లాలోని అన్ని పాఠశాలలకు పథకాన్ని అందించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యతో, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడానికి పౌష్టికాహారం ఇస్తున్నట్లు తెలిపారు. భావి తరాల పిల్లలు దేశానికి ఆస్తి అని, ఆరోగ్యవంతమైన మానవ వనరులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అన్నారు. 1980 లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారని, తిరిగి 50 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రవేశపెట్టినట్లు, ఇది ఒక మైలురాయి అని ఆయన తెలిపారు. 1 నుండి 10వ తరగతి పిల్లలందరికీ ఈ పథకం వర్తింపజేస్తామని, ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో అల్పాహారం తీసుకొని, పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,స్థానిక కార్పొరేటర్ జాన్ బీ, డిఇఓ ఏ. సోమశేఖర శర్మ, డిడబ్ల్యుఓ సుమ, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించేందుకే సీఎం బ్రేక్ పాస్ట్

### ఖమ్మం రూరల్ మండలంలో సీఎం బ్రేక్ పాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ, కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 6(విజయం న్యూస్):**

పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, జలగం నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తో కలిసి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అల్పాహారం వడ్డించి వారితో కలిసి అల్పాహారం చేశారు. అల్పాహారం నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నచ్చిన టిఫిన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు పిల్లలు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతులు మంచిగా శుభ్రం చేసుకొని అల్పాహారం స్వీకరించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం వల్ల వారి ఎదుగుదలకు దోహదపడడంతో పాటు తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత మెరుగవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఏ. సోమశేఖరశర్మ, విద్యా శాఖ ఇ ఇ నాగ శేషు, ఖమ్మం రూరల్ మండల ఎంఇఓ శ్యా%శీ%సన్, తహసీల్దార్ రామకృష్ణ,



ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ....

### సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంట్లో ఆనందం

### స్వరాష్ట్రంలోనే బతుకమ్మకు ప్రాధాన్యం

### బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన..ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు అక్టోబర్ 6 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు %ు% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో నే బతుకమ్మ పండుగకు ప్రాధాన్యం పెరిగింది అని సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకున్నామని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మను చేసుకున్నామని పేర్కొన్నారు ఏటా ఆడబిడ్డలకు చీరలు అందిస్తున్నామని తెలిపారు, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు, సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ గా మార్చుతున్నారు ఇందులో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలన్నారు, ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సర్కార్ హయాంలో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుంది అని అన్నారు,



# రామానుజవరం గ్రామంలో పండగల దళితబంధు సంబరాలు

### ఆకర్షణగా కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర ఫోటోల అలంకరణ,పూలభిషేకం

**తల్లాడ అక్టోబర్ 06 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని రామనుజవరం గ్రామ పంచాయతీలోని అభివృద్ధి పనులను సర్పంచ్ కోటారెడ్డితో కలిసి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దళితుల బతుకుల్లో దళిత బంధు పథకం వెలుగులు నింపుతుందని సత్తుపల్లి నియోజకవర్గంలో దళిత బందు ప్రతి కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. దళిత బంధు అమలుపట్ల సాగర్ జలాలు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో వినూత్నంగా దళిత బందు సంబరాలను నిర్వహించారు. ఆనందాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతా పూర్వకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఫోటోలతో భారీ అలంకరణ చేసి పూలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివపార్వతి, మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.